విషయము:– నెం. 578 :

విషయము:– పనులు – ఇంజనీరింగ్ 2 – నగరాభివృద్ధి సంస్థ – ముప్వలవానిపాలెం లోని సెక్టారు 1 నందుగల రోడ్లకు తారు వేయుటకు – అంచనా విలువలు, – పరిపాలనా సంబంధిత ఆమోదము – ఖాయపర్చుటగురించి.

- - -

ముప్వలవాని పాలెంలో సెక్టారు – 1నందు గల ప్రాంతమును అవస్థాపన అభివృద్ధి పరుచు కార్యక్రమము క్రింద సెక్టరు 1 నందుగలలోపలి భాగములో రోడ్లు వేయుట, మురికి కాలువలు కట్టుట, మంచినీటి సదుపాయము నేర్పర్చుట మరియు విద్యుధీకరణ చేయుట జరిగినది కాని లోపలి రోడ్లకు తారువేయుట చేపట్టలేదు.

అందుచే ఇప్పుడు సెక్టారు 1 నందుగల లోపలి రోడ్లకు తారు వేయుటకు ప్రతి పాదించి అందుకు తగిన అంచనా విలువలు తయారుచేసి, నగరాభివృద్ధి సంస్థ, వారిముందుంచడ మైనది. వీటికి అగు ఖర్చు అవస్థాపన అభివృద్ధి పథకము నకు కేటాయించబడిన నిధులకు జమచేయబడును.

1. ముప్వలవానిపాలెం సెక్టారు 1నుందు గల 30 అడుగులు మరియు 24 అడుగుల రోడ్లకు తారువేయుటకు. — రూ. 1. 824లక్షలు
2. –డు– 40 అడుగుల రోడుకు తారువేయుటకు — రూ. 1. 903లక్షలు
3. –డు– సెక్టారు 1ను మరియు సెక్టారు 2 ను కలుపుతున్న 60 అడుగుల రోడుకు తారు వేయుటకు — రూ 1. 123లక్షలు

నగరాభివృద్ధి సంస్థ, వారిని పైన చెప్పబడిన పనులకు వాటికెదురుగా నోట్‌చేయ బడిన అంచనా విలువలకుపరిపాలనా సంబంధిత ఆమోదమును తెల్పవలసినదిగా కోరడమైనది.

578. ఆమోదించబడ్డమైనది.

పాల్
25/4